RNI: TELTEL12349

# మన సాక్షి

గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ




తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి :1 సంచిక : 25 పేజీలు : 6 ఆదివారం 04 ఆగస్టు 2024

Digital Edition

## యువతకు ఉద్యోగ అవకాశాలు

మన సాక్షి గొంతుక డెస్క్



భూపాలపల్లి జిల్లాలో నిరుద్యోగులు ఉద్యోగాల వేటలో చాలా మంది ఉపాధి కోసం పట్టణాలకు వెళ్తున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం మారుమూల ప్రాంతాల్లో ఇండస్ట్రీస్ ఏర్పాటు చేస్తూ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తుందని రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, దుద్ధిళ్ల శ్రీధర్ బాబు, దనసరి అనసూయ సీతక్క, వరం గల్ పార్లమెంట్ సభ్యులు కడియం కావ్యలు అన్నారు. శనివారం భూపాలపల్లి జిల్లా కేంద్రం లో పర్యటిం చిన మంత్రులు ముందుగా జయశంకర్ జిల్లా గణపురం మండలం గాంధీనగర్ మైలారం గుట్టపై 50 ఎకరాల్లో ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటుకు భూపాల పల్లి, వర్ధన్నపేట శాసన సభ్యులు గండ్ర సత్యనారా యణ రావు, కే ఆర్ నాగరాజు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి కిరణ్ ఖరేతో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనా రాయణ రావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన బహిరంగ సభ లో మంత్రులు మాట్లా డారు..భూపాలపల్లికి ఇండస్ట్రియల్ పార్క్ రావడంతో భూపాలపల్లి యువతకు ఉద్యోగావ కాశాలు లభిస్తాయని మంత్రులు ఆశాభావం వ్యక్తం చేశారు. ములుగులో కూడా ఏర్పాటు చేసేందుకు స్థల సేకరణ చేస్తున్నామని మంత్రి సీతక్క తెలిపారు. ఉద్యోగం కోసం తెలంగాణ ఉద్యమం అని చెప్పి గత బీ.ఆర్.ఎస్ పది సంవత్స రాలుగా ఒక్క నోటిఫికేన్ ఇవ్వలేదన్నారు. ధరణి తెచ్చి ఎందరినో ఇబ్బందులు పెట్టారని, సీఎం రేవంత్ రెడ్డి భూమాతను భూ సమస్యల పరిష్కారం కోసం ఏర్పాటు చేస్తున్నా రన్నారు. జాబ్ క్యాలెండర్ తెచ్చామన్నారు.స్కిల్ ఇండియా ద్వారా యువతకు ఉద్యోగావ కాశాలు లభిస్తాయని తెలిపారు. ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో రుణ మాఫీ జరిగిందన్నారు. ఇప్పుడు రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఒకే సారి రెండు లక్షల రుణ మాఫీ చేశామన్నారు. భూపాలపల్లి అభివృద్ధికి తమ వంతుగా కృషి చేస్తామని, వెనుక బడ్డ ప్రాంతాల అభివృద్దే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని మంత్రి సీతక్క తెలిపారు...

## విదేశీ పర్యటనలో ముఖ్యమంత్రి

మన సాక్షి గొంతుక డెస్క్:



రాష్ట్రానికి కొత్త పెట్టుబడులను ఆకర్షించడం కోసం తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్రెడ్డి విదేశీ పర్యటనకు బయల్దేరారు. శంషాబాద్ నుంచి ఆయన అమెరికా వెళ్లారు. న్యూజెర్సీ, వాషింగ్టన్ డీసీ, న్యూయార్క్, శాన్ఫ్రాన్సిస్కోతో పాటు దక్షిణ కొరియా సియోల్ నగరంలోనూ రేవంత్ బృందం పర్యటించనుంది.తన పర్యటనలో భాగంగా.. తొలుత ఈనెల 4న న్యూజెర్సీలో జరిగే ప్రవాస తెలంగాణీయులతో జరిగే సమావేశంలో ఈ బృందం పాల్గొంటుంది. 5, 6 తేదీల్లో న్యూయార్క్ వ్యాపార, వాణిజ్య సంస్థల ప్రతినిధులతో సమావేశమై రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఉన్న అవకాశాలపై చర్చిస్తారు. 6న పెప్సికో, హెచ్సీఏ కంప్యూటర్స్ ప్రతినిధులతో భేటీ అవుతారు. మధ్యాహ్నం వాషింగ్టన్ డీసీకి చేరుకుని అక్కడ ప్రపంచ బ్యాంక్ ప్రతినిధులతో సమావేశం కానున్నారు. 7న డల్లాస్లో వ్యాపార సంస్థల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించనున్నారు. అదే అకుడ గాంధీ స్మృతి కేంద్రాన్ని సందర్శిస్తారు.

## ఎల్ఆర్ఎస్ ప్రక్రియ వేగవంతం

మన సాక్షి గొంతుక డెస్క్:



లక్షలాది కుటుంబాలకు

లబ్ధిచేకూర్చే లేఅవుట్ రెగ్యులరైజేషన్ (ఎల్ఆర్ఎస్) ప్రక్రియను వేగవంతం చేయాలని రెవెన్యూ శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జిల్లా కలెక్టర్ లను ఆదేశించారు. నిబంధనల ప్రకారం మాత్రమే భూముల క్రమబద్ధీకరణ జరగాలని, ఎలాంటి అక్రమాలకు తావులేకుండా ఎల్.ఆర్.ఎస్. ప్రక్రియను మూడు నెలల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ ప్రభుత్వం మీద ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకున్నారని, మధ్య దళారుల ప్రమేయం లేకుండా సాధారణ ప్రజానీకానికి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ ప్రక్రియలో ముఖ్యంగా ప్రభుత్వ భూములు ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లోకి వెళ్లకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు.భూపాలపల్లి జిల్లా పర్యటనలో ఉన్న మంత్రి ఆ జిల్లా కలెక్టర్ ఆఫీసు నుండి ఎల్.ఆర్.ఎస్. పై శనివారం నాడు జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం ఆగస్టు 31 నుండి అక్టోబర్ 31, 2020 వరకు ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తుల ను సీకరించింది ఆమోదించింది. ఈ సమయంలో 25.70 లక్షల దరఖాస్తులు వచ్చాయని అన్నారు.

## బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు టార్గెట్ చేశారు

## అందుకే అలా మాట్లాడా



మన సాక్షి గొంతుక న్యూస్ డెస్క్:

అసెంబ్లీలో తాను చేసిన వ్యాఖ్యలపై

ఎమ్మెల్యే దానం నాగేందర్ వివరణ ఇచ్చారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు తనను టార్గెట్ చేశారని.తనను కించపరిచే విధంగా మాట్లాడటం వల్లే సహనం కోల్పోయి ఆ వ్యాఖ్యలు చేయాల్సి వచ్చిందని తెలిపారు.శనివారం ఆయన హైదరాబాద్ ఆదర్శ్నగర్లోని ఎమ్మెల్యే క్వార్టర్స్లో సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు.. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. శాసనసభలో హైదరాబాద్ అభివృద్ధిపై తనకు మాట్లాడే అవకాశం వచ్చినప్పుడు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఆటంకం కలిగించారన్నారు. అసభ్యకర పదాలతో దూషించారని పేర్కొన్నారు.

## రాష్ట్రవ్యాప్తంగా మహిళా

## వసతి గృహా లు ఏర్పాటు

మన సాక్షి గొంతుక న్యూస్ డెస్క్:




ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మహిళలకు శుభవార్త చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా వీలున్నన్ని మహిళా వసతి గృహాలను అందుబాటులోకి తేవాలని ఆదేశించారు. రాష్ట్రంలో ఉద్యోగినుల కోసం అవసరమైన ప్రతిచోటా మహిళా హాస్టల్స్ ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. సచివాలయంలో మహిళాశిశు సంక్షేమశాఖపై ముఖ్యమంత్రి అధికారులతో సమీక్ష నిర్వహించారు.. పలు కీలక అంశాలపై చర్చించారు. రాష్ట్రంలోని జిల్లా కేంద్రాలు, కార్పొరేషన్ స్థాయిలో 100 హాస్టల్స్ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని అధికారులు సీఎంకు వివరించారు. అయితే ఉద్యోగినుల సంఖ్యను బట్టి అవసరమైతే డివిజన్ స్థాయిలో హాస్టల్స్ ఏర్పాటు చేయాలన్నారు. వసతి గృహాల దగ్గర చిన్నారుల సంరక్షణ కేంద్రాలు ఉండేలా చూడాలని.. ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో వాటి నిర్వహణను ముందుకు తీసుకెళ్లాలని చంద్రబాబు సూచనలు చేశారు.

మహిళా వసతిగృహ భవనాలను ముందుగా ప్రభుత్వమే అద్దెకు తీసుకుని నిర్వహిస్తుంది. ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామంతో.. లేని పక్షంలో స్వచ్ఛంద సంస్థల సహకారంతో వీటిని కొనసాగించనున్నారు. ఈ హాస్టల్స్కు సంబంధించి నివేదికను సిద్ధం చేయాలని అధికారుల్ని ముఖ్యమంత్రి ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మినీ అంగన్వాడీ కేంద్రాలపై సమీక్ష చేశారు. గిరిజన ప్రాంతాల్లో ఎస్సీ జనాభా అధికంగా ఉన్నచోట అంగన్వాడీ కేంద్రాలను అప్గ్రేడ్ చేయాలని సూచించారు. అవసరమైతే దాతల ద్వారా అంగన్వాడీ కేంద్రాలను అభివృద్ధి చేసేందుకు మేము సైతం కార్యక్రమాన్ని తిరిగి అమలుచేయాలని ముఖ్యమంత్రి అధికారుల్ని ఆదేశించారు.

గర్భిణులు, బాలింతలకు అమలవుతున్న పథకాలతో పాటుగా పిల్లలకు అందించే పౌష్టికాహార పథకాలపై ముఖ్యమంత్రి ఆరా తీశారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో అమలు చేసిన ప్రవేశపెట్టిన బాలామృతం, అమృతహస్తం, బాల సంజీవని, గోరుముద్ద, గిరి గోరుముద్ద వంటి పథకాలపై సమీక్ష చేశారు. అంగన్వాడీ కేంద్రాలు, మిషన్ వాత్సల్య, మహిళా సాధికారత, మాతా, శిశు మరణాల నియంత్రణ కింద చేపట్టే చైల్డ్ ప్రొటెక్షన్ కార్యక్రమాలపై అధికారులతో చంద్రబాబు చర్చించారు. మొత్తానికి ప్రభుత్వం తీసుకున్న హాస్టల్స్ ఏర్పాటు నిర్ణయంపై ప్రశంసలు వస్తున్నాయి. ప్రభుత్వ ఆధ్వర్యంలో వీటిని నిర్వహిస్తే బావుంటుందనే అభిప్రాయాలు కూడా వ్యక్తమవుతున్నాయి.

## వయనాడ్ బాధితులకు రూ.3కోట్లు విరాళం..

మన సాక్షి గొంతుక న్యూస్ డెస్క్:



వయనాడ్ ప్రమాద బాధితులకు సాయం చేసేందుకు హీరో మోహన్లాల్ స్వయంగా ముందుకొచ్చారు. ఆయన టెరిటోరియల్ ఆర్మీ బేస్ క్యాంపునకు చేరుకున్నారు. టెరిటోరియల్ ఆర్మీలో లెఫ్టినెంట్ కల్నల్గా ఉన్న మోహన్లాల్ విపత్తు ప్రాంతాన్ని సందర్శించి సైనికులతో సమావేశం అయ్యారు. బాధితులకు పునరావాసం కల్పించడం కోసం రూ.3 కోట్ల రూపాయలను విరాళం ఇస్తున్నట్లు పేర్కొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేసిన నాగపురి కిరణ్

## పేదలకు ఆర్థిక భరోసాను కల్పిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం లోని ప్రజాప్రభుత్వం..

## కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్..

**మన సాక్షి గొంతుక/ బచ్చన్నపేట మండలం**

జనగామ నియోజకవర్గం , బచ్చన్నపేట మండలం , ఇటిక్యాలపల్లి గ్రామ నిరుపేద దళిత సామాజిక వర్గానికి చెందిన కొలుగూరి రామచంద్రయ్య కు వైద్యానికి పెద్ద మొత్తంలో ఖర్చుకాగా, ఇట్టి విషయం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్ దృష్టికి రాగా, వెంటనే స్పందించి సీఎంఆర్ఎఫ్ నిధి నుండి 58,500 రూపాయలను మంజూరు చేయించడం జరిగింది. ఇట్టి మంజూరైన చెక్కును బాధితుని కుటుంబ సభ్యులకు వారి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్ అందజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబసభ్యులు మాట్లాడుతూ సీఎంఆర్ఎఫ్ చెక్కును మంజూరు చేయించిన నాగపురి కిరణ్ కుమార్ కి అలాగే గౌరవ ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.. కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచులు బిఎ లింగం, బైరగోని కనకయ్య గౌడ్, కొలుగూరి రాములు మాజీ ఎంపీటీసీ నేరెళ్ల రాజయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు మ్యాక కిష్టయ్య గ్రామ ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల రాజు, నాయకులు బోడిగం చంద్రారెడ్డి, గౌరుగు మల్లేశం, నాగమల్ల స్వామి, కోటగిరి అంజయ్య, కొలుగూరి భైరగోని మల్లేశం, యూత్ నాయకులు బండారి సతీష్,రాజుగౌడ్, ఉదయ్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.



# గజ్వేల్ ప్రజ్ఞాపూర్ నుండి బచ్చన్నపేట కు బస్సును కొనసాగించాలి.

## రవాణా కొనసాగించాలని డిపో మేనేజర్ కు వినతి.

**మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం.**



జనగామ జిల్లా బచ్చన్నపేటగత నాలుగు సంత్సరాలుగా రాకపోకలు బంధైన గజ్వేల్ ప్రజ్ఞాపూర్ నుండి బచ్చన్నపేట కు వచ్చే బస్సును మళ్ళీ పునరుద్ధించాలని బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు పోచంపల్లి నాగరాజు,అఖిల్ మాల,పొన్నం శ్రీకాంత్ లు కలిసి గజ్వేల్ ప్రజ్ఞపూర్ బస్ డిపో మేనేజర్ కు వినతి పత్రాన్ని అందజేశారు, అనంతరం వారు మాట్లాడుతూ నాలుగు సంవ్సరాలుగా మన్సాన్ పల్లి లింగంపల్లి పడమటి కేశ్వాపుర్ కొన్నే గ్రామాల నుండి చదువు కొరకు బచ్చన్నపేట జనగామ ప్రాంతాలకు వెళ్లే విద్యార్థులు అలాగే ప్రయాణికులకు బస్సులు లేక చాల ఇబ్బందులకు గురవుతున్నారు, అని అలాగే మన్సాన్పల్లి నుండి గజ్వేల్ కు వెళ్ళే కళాశాల విద్యార్థులు కూడా చాల ఇబ్బందులకు గురవుతున్నారు అని డిపో మేనేజర్ వెంటనే స్పందించి బస్సులు నడిపేల చూడాలని వారు అన్నారు.

# వెస్లీ హై స్కూల్ లో బండారి ఆకస్మిక తనిఖీ

**మనసాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి కాప్రా**



నాచారం వెస్లీ స్కూల్లో ఈరోజు ఉప్పల్ శాసనసభ్యులు శ్రీ బండారి లక్ష్మారెడ్డి గారు ఆకస్మిక తనిఖీ నిర్వహించడం జరిగింది.

ప్రధానంగా విద్యార్థులతో మాట్లాడడం జరిగింది అలాగే విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేయడం జరిగింది.

విద్యార్థులకు నాణ్యమైన బోధన మరియు నాణ్యమైన భోజనం ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే సూచించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో స్థానిక బారాస నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

# ప్రభుత్వం మారిన అధికారులు మారడం లేదు

ఉన్నోడికి ఒక న్యాయం లేనోనికి ఇంకో న్యాయం

మున్సిపల్ కమిషనర్ తీరు మారాలి

అన్ని అనుమతులతో మొదటి అంతస్తు నిర్మిస్తే రెండో అంతస్తుకు అనుమతులు లేవనడమేంటి

అధికారులు కావాలనే పేదలను ఇబ్బందులు పెడుతున్నారు

విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వీరమోని దేవేందర్ ముదిరాజ్ ఆవేదన



**రంగా రెడ్డి జిల్లా బ్యూరో ఆగస్టు 03 (మన సాక్షి గొంతుక )**

ప్రభుత్వం మారిన అధికారుల తీరు మారడం లేదని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వీరమోని దేవేందర్ ముదిరాజ్ ఆవేదన వ్యక్తం చేశారు. కొత్తూరులో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు..కొత్తూరు గ్రామ పంచాయతీగా ఉన్నప్పుడు అన్ని అనుమతులతో మొదటి అంతస్తు నిర్మించుకున్న పేదలు ఇప్పుడు రెండో అంతస్తు నిర్మించుకుంటుంటే మున్సిపల్ కమిషనర్ అనుమతులు లేవని నిర్మాణాలను ఆపుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపల్ అధికారుల తీరు సమంజసంగా లేదని ఆయన విమర్శించారు. అనుమతులు లేకుండా భవనాల నిర్మిస్తున్న మున్సిపల్ కమిషనర్ కు చీమకుట్టినట్టైనా లేదని హెచ్చరించారు .అసైన్డ్ భూముల్లో ఇల్లు నిర్మిస్తున్నా పట్టించుకోరే అధికారులు పేదల విషయంలోకి వచ్చేసరికి అనేక ఆంక్షలు విధిస్తున్నారని వాపోయారు. మున్సిపల్ కమిషనర్ పేదల పట్ల పక్షబాత ధోరణిని చూపిస్తున్నారని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని పేదలకు విరుద్ధంగా అధికారులు ప్రవర్తిస్తే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. మున్సిపల్ కమిషనర్ తీరు మారకపోతే పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని ఆయన హెచ్చరించారు.

**పట్టనంలోని 11 వ వార్డుకు చెందిన దాసి వెంకటేష్ తల్లి గారు అనారోగ్యంతో బాధపడుతూ గత కొద్దిరోజుల క్రితం పరమపదించగా 11వ వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యెనగందుల వెంకటేష్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి 25 కిలోల బియ్యం మరియు నిత్యావసరాల సరుకులు వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు ఎనగందుల వెంకటేష్,ఎక్కలదేవి లక్ష్మీనారాయణ,ఎనగందుల జనార్ధన్,బిర్రు రామకృష్ణ,దోర్నాల యాదగిరి,బిర్రు శ్రీను,వంగ స్వామి,బిర్రు రవి,తదిదరులు పాల్గొన్నారు.**



**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:**

# మెదక్ జిల్లా హార్టికల్చర్ ఆఫీసర్ గా ప్రతాప్ సింగ్

**మన సాక్షి గొంతుక న్యూస్ మెదక్ ప్రతినిధి**



మెదక్ జిల్లా హార్టికల్చర్ (ఉద్యానవన) శాఖ అధికారిగా ప్రతాప్సింగ్ బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా శనివారం ఆయన బాధ్యతలు స్వీకరించి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ను మర్యాదపూర్వకంగా కలిశారు. జగిత్యాల జిల్లా హార్టికల్చర్ ఆఫీసర్గా విధులు నిర్వహించిన ప్రతాప్సింగ్ను మెదక్ జిల్లాకు బదిలీ చేయగా,ఇప్పటి వరకు మెదక్లో విధులు నిర్వహించిన హార్టికల్చర్ ఆఫీసర్ నర్సయ్యను కార్పొరేట్ ఆఫీసుకు బదిలీ చేశారు. ఈ మేరకు జిల్లా హార్టికల్చర్ ఆఫీసర్ ప్రతాప్ సింగ్ మాట్లాడుతూ,మెదక్ జిల్లాకు బదిలీపై రావడం ఎంతో ఆనందంగా ఉందని... తన విధులన సక్రమంగా నిర్వర్తిస్తూ జిల్లాలో ఉద్యానవన సాగును మరింత ప్రోత్సహిస్తానని తెలిపారు. రైతులు ఉద్యానసాగుకు సంబంధించి ఎలాంటి సందేహాలు, సమస్యలు ఉన్నా తనను సంప్రదించవచ్చని ప్రతాప్సింగ్ తెలిపారు.

# తల్లి పాలతోనే పిల్లల ఆరోగ్యం బేష్

అమృతం కన్నా అమ్మ పాలు మిన్న

ఐసిడిఎస్ సూపర్వైజర్ వసంత

మన సాక్షి గొంతుక/జనగామ రూరల్:



మండలంలోని గానుగుపహాడ్ గ్రామంలోని అంగన్వాడీ రెండో సెంటర్ లో తల్లిపాల వారోత్సవాలలో భాగంగా పిల్లలకు అన్న ప్రసన్న కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి పౌష్టికాహారాన్ని అందించారు.వారి ఆరోగ్య క్షేమాల గురించి వివరించారు.ఆరోగ్య అవగాహన కార్యక్రమంలో పిల్లలకు పాలను పట్టించి అమ్మ పాలు అమృతం కన్నా మిన్న అని గర్భిణీ బాలింతలకు తెలియజేశారు.ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ వసంత ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ అప్పుడే పుట్టిన బిడ్డకు ఆరు నెలల పాటు తల్లి సంరక్షణలో తల్లిపాలు తాగించడం వల్ల అనారోగ్య సమస్యల నుంచి దూరంగా ఉంచవచ్చు అన్నారు.తల్లిదండ్రులు పిల్లల ఆరోగ్య క్షేమాలు చూసుకోవడంతో పాటు సరైన సమయానికి ఆహారాన్ని అందించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు దడిగ పద్మ,ఆశ వర్కర్ సునీత,గర్భిణీ బాలింతలు ప్రణీత,లక్ష్మి,కృష్ణవేణి,మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రభుత్వ ప్లానింగ్ బోర్డ్ వైస్ చైర్మన్ డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసినా అమడాపురం రాజు గౌడ్



మన సాక్షి గొంతుక /రంగా రెడీ జిల్లా బ్యూరో

తెలంగాణ ప్రభుత్వ ప్లానింగ్ బోర్డ్ వైస్ చైర్మన్ డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డిని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన అమడాపురం రాజు గౌడ్ మురళీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## జనగాం జిల్లా ఓబీసీ మోర్చా నూతన కమిటీ. ఎన్నిక

### ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షునిగా ఎన్నికల రామన్న.




**మన సాక్షి గొంతుక ప్రతినిధి/ బచ్చన్నపేట మండలం.**

జనగామ జిల్లా బచ్చన్నపేట జనగాం జిల్లా బిజెపి పార్టీ కార్యాలయం లో ఓబీసీ మోర్చా నూతన కమిటీ ఎన్నుకున్నారు , నూతనంగా ఎన్నికైన సభ్యులకు నియామక పత్రాలు జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు బాల్నే శ్రీనివాస్ గౌడ్ ,జనగాం జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఆరుట్ల దశమంత్ రెడ్డి, చేతుల మీదుగా, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడిగా బచ్చన్నపేట మండలం కట్కూరు గ్రామానికి చెందిన ఏనుగుల రాములుని రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు, మరియు జిల్లా కార్యవర్గ సభ్యునిగా బచ్చన్నపేట మండలం ఇటికాల పెల్లి గ్రామానికి చెందిన చేవెళ్ల శ్రీకాంత్ ని ఎన్నుకున్నారు, నూతనంగా ఎన్నికైన కమిటీకి, జిల్లా మండల బిజెపి కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు, ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శివరాజ్ యాదవ్, ఓబీసీ మోర్చా జిల్లా మాజీ అధ్యక్షులు నారాయణ, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## చెరువు కుంటలు నింపి రైతులను ఆదుకోవాలి

సర్పంచుల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు గంగం సతీష్ రెడ్డి,

మనసాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం.



జనగామజిల్లాబచ్చన్నపేట మండల కేంద్రంలోబిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బచ్చన్నపేట బిఆర్ఎస్ నేత సర్పంచుల పొరం మాజీ అధ్యక్షుడు గంగం సతీష్ రెడ్డి,మీడియాతో మాట్లాడుతూ, బిఆర్ఎస్ ప్రభుత్వంలో, గత పది సంవత్సరాల నుంచి బచ్చన్నపేట మండలంలో అన్ని గ్రామాలకు, దేవాదుల ద్వారా చెరువులని, కుంటాలని నింపి రైతుల పంటలకు నీరు అందించామని,ఇప్పటికీ సరైన వర్షాపాతం లేకపోవడం వలన రైతులు ఎవరు కూడా పూర్తిస్థాయిలో వరి నాట్లు వేయలేదని దేవాదుల ద్వారా చెరువులను కుంటాలని నింపకపోతే వర్షాకాలం పంటలు కూడా ఎండిపోయే అవకాశం ఉంది బచ్చన్నపేట మండలం ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే ఎత్తైన ప్రాంతంలో ఉన్న ప్రదేశం బచ్చన్నపేట మండలం అని,బిఆర్ఎస్ ప్రభుత్వంలో దేవాదుల ద్వారా చెరువులను కుంటాలని నింపడం ద్వారా అత్యధిక పంట దిగుబడి వచ్చింది, ఏదైతే మేడిగడ్డ సాకు చూపెట్టి గత బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని బధనం చేయాలని ఇలా చేస్తున్నారని ,దేవాదుల ద్వారా నీటిని కచ్చితంగా పంపిణీ చేసి రైతులను ఆదుకోవాలని, లేనియెడల ఈ ప్రాంత రైతులు, ప్రభుత్వాన్ని నిలదీస్తారని అన్నారు.

## ఆశీర్వదించండి అందుబాటులోఉండి సేవలు అందిస్తా

యువజన కాంగ్రెస్ నాయకులు బండ ప్రభాకర్ విజ్ఞప్తి

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:




తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో భాగంగా జనగామ నియోజకవర్గం యువజన యూత్ కాంగ్రెస్ జనగామ అసెంబ్లీ ప్రెసిడెంట్ గా పోటీ చేస్తున్న తననుఆశీర్వదించి గెలిపించాలని,అందరికీఅందుబాటులో ఉండి సేవలనుఅందిస్తానని యువజన కాంగ్రెస్ నాయకులు బండ ప్రభాకర్ తెలిపారు.యువకులు, విద్యావంతులు,పెద్దలు,మేధావులు తనకు చేయూతనుఅందివ్వాలని కోరారు.కావున మీ అమూల్యమైన ఓటు వేసీ ఆశీర్వదించి అత్యధిక మెజారిటీతో గెలిపించగలరని మనవి చేస్తున్నానన్నారు.పోరాటం నా వంతు -ప్రోత్సాహం మీ వంతు,అన్న మాట నిలబెట్టుకుంటూ నమ్మి నన్ను గెలిపిస్తే యువత రుణం తీర్చుకుంటా అన్నారు.యువకులు, విద్యావంతులు,పెద్దలు, మేధావులు,మీ అందరి ఆశీర్వాదం ఉండాలని మనస్ఫూర్తిగా కోరారు.

## ఎస్సీ ఉపకులాల వర్గీకరణ హర్షణీయం



### ఎమ్.ఎస్.పి జనగామ జిల్లా నాయకులు నిర్మల భాస్కర్ మాదిగ

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:**

ఎస్సీ ఉపవర్గీకరణ 30 సంవత్సరాల ఆకాంక్ష నెరవేరిన సందర్భంగా పెంబర్తి గ్రామ అంబేద్కర్ విగ్రహం వద్ద మాదిగ,మాదిగ ఉపకులాల ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ ఆఫీసు నుండి ఎమ్మార్పీఎస్,ఎంఎస్పి ఆధ్వర్యంలో నినాదాలు చేస్తూ అంబేద్కర్ విగ్రహం వద్దకు వచ్చి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి,మాదిగ ఉద్యమ రథసారథి మాన్యశ్రీ మందా కృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు.ఈ ఆనంద సమయంలో స్వీట్స్ పంచుకొని ఒకరికి ఒకరు సంతోషాన్ని వ్యక్తపరచుకోవడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్.ఎస్.పి జనగామ జిల్లా నాయకులు నిర్మల భాస్కర్ మాదిగ మాట్లాడుతూ ఎస్సీ ఉపకులాల వర్గీకరణ హర్షణీయం అని,ఈ 30 సంవత్సరాల సుదీర్ఘకాలంలో కాంగ్రెస్,టిడిపి టిఆర్ఎస్ బిజెపి సిపిఎం సిపిఐ వివిధ పార్టీల నుండి కుల సంఘాల నుండి ప్రతి ఒక్క కార్యక్రమానికి మాదిగ ఉద్యమమైన ఎమ్మార్పీఎస్ అన్ని విధాలుగా చేయూతను అందుకోవడం జరిగిందన్నారు.ఈ ఉద్యమాన్ని 30 సంవత్సరాలుగా వారి చేయూతను బట్టి మంద కృష్ణ మాదిగ సారథ్యంలో ముందుకు సాగగా గత సంవత్సరం హైదరాబాద్ పేరడీ గ్రౌండ్ లో తలపెట్టిన విశ్వరూప మహాసభలో భారత ప్రధానమంత్రి గౌరవ నరేంద్ర మోడీ ప్రభుత్వం తరఫున ఒక కమిటీని వేస్తాను అని ప్రకటించి,ఆ ప్రకారమే ప్రభుత్వము నుండి కమిటీని వేయడం జరిగిందన్నారు.భారత అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టులో ఏడుగురు ధర్మాసనం చేత మాదిగ మాదిగ ఉపకులాల ఏబిసిడి వర్గీకరణ విషయమై వారి యొక్క వ్యాఖ్యాన్ని వినిపించడం జరిగిందన్నారు.అదే క్రమంలో ఏబిసిడి వర్గీకరణ విషయమై అనుకూలమైనటువంటి తీర్పు రావడంతో హర్షాతిరేకలు వ్యక్త పరుస్తూ ఈ విధంగా మాదిగ మాదిగ ఉపకులాల పక్షాన నిలబడినటువంటి భారత ప్రధానమంత్రి గౌరవ నరేంద్ర మోడీ కి మరియు బిజెపి పెద్దలకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీకి భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఏడుగురు ధర్మాసనం పెద్దలకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు శాగ పృథ్వీరాజ్,మాదిగ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు సంకటి రమేష్,ఎమ్మార్పీఎస్ మాజీ అధ్యక్షులు ఆత్మకూరి నితిన్ మాదిగ,జనగామ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బాల్ దే సిద్ధులు,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గోదాల వంశీధర్ రెడ్డి,బిజెపి పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బుడిగ శ్రీనివాస్,బూత్ కమిటీ నాయకులు బండ మల్లికార్జున్,బిజెపి సీనియర్ నాయకులు బాలగాని నరసయ్య,సంకటి ఎల్లయ్య,సంకటి రాజు,కంత్రి రాజు,సంకటి శ్రీధర్,ఆత్మకూరి స్వామి,గ్యాదరి చంద్రమౌళి,కానుకుంట్ల కార్తీక్ వివిధ పార్టీల నాయకులు,కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ పొట్టి శ్రీరాములు విశ్వవిద్యాలయం పేరు మార్పు ఆలోచన ఉపసంహరించుకోవాలి

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:**



తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి శుక్రవారం అసెంబ్లీలో శ్రీ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పేరును మార్పు చేసి ఇతరుల పేరు నామకరణ చేస్తామని ఆలోచన చేసినందుకు నిరసనగా శనివారం జనగామ ఆర్యవైశ్య సంఘాల ఆధ్వర్యంలో గాంధీ విగ్రహానికి వినతి పత్రం ఇవ్వడం జరిగినది.పట్టణ ప్రధాన కార్యదర్శి గట్టు వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జనగామ జిల్లా ఆర్యవైశ్య మహాసభ తొలి అధ్యక్షులు రాష్ట్ర నాయకులు మహంకాళి హరిశ్చంద్ర గుప్త పాల్గొని మాట్లాడుతూ శ్రీ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంకు 40 సంవత్సరాల క్రితం నామకరణ జరిగిందని,దాన్ని మార్పు చేస్తా అన్న ఆలోచన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేయడం రాష్ట్ర ఆర్యవైశ్యులను అందరికీ బాధించిందని విచారిస్తున్నామని వెంటనే ఈ యొక్క ఆలోచనను విరమింప చేసుకోవాలని స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొన్న శ్రీ పొట్టి శ్రీరాములు జాతీయ నేత అని శ్రీ పొట్టి శ్రీరాములు మద్రాసు రాష్ట్రంలో తెలుగు వారికి జరుగుతున్న అవమానాలు చూడలేక తెలుగు రాష్ట్రాల కోసం ఒక రాష్ట్రం ఉండాలని 58 రోజులు ఆమర నిరాహార దీక్ష చేసి ప్రాణాలర్పించిన అమరజీవి అని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆలోచన విరమింప చేసుకొని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు చేపడతామని మహంకాళి హరిశ్చంద్ర గుప్తా అన్నారు.ఈ కార్యక్రమంలో పజ్జూరి గోపయ్య,గంగిశెట్టి ప్రమోద్ కుమార్,జైన రమేష్,పెద్ది శశిధర్,బెలిదే అంజయ్య,అల్లాడి మహేశ్వర్,శివరామ కృష్ణ బెలిదే శ్రీధర్,అయిత శ్రీనివాసులు,గట్టు రాధా కిషన్,పబ్బ నాగేశ్వరరావు,ఎర్రం ప్రసాద్,జైన వెంకటరమణ,ఐత శ్రీకాంత్,ఎర్రం శ్రీధర్,కందుకూరి నాగరాజు,లగిసెట్టి శంకర లింగం,బాల నారాయణ,కొత్తూరు శ్రీకాంత్,మెతుకు కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన బాల బాలికల శాశ్వత హాస్టల్ భవనం నిర్మించండి..

**మన సాక్షి గొంతుక/ రామంతపూర్ / పెల్లిమెల్లి సురేష్**

హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ రామంతపూర్ బేగంపేటలలో గిరిజన బాలబాలికలకై శాశ్వత హాస్టల్ భవనం నిర్మించండి భవనం పూర్తి అయ్యేంతవరకు మంచి అద్దె భవనమును తీసుకొని బాల బాలికల సంరక్షణ చూడండి

ప్రభుత్వానికి గౌరవ తెలంగాణ రాష్ట్రహైకోర్టు ఆదేశం భట్టు వెంకన్నను అభినందించిన హైకోర్టు పిల్లల తల్లిదండ్రుల సంబరాలు వెంకన్న రుణం తీర్చుకోలేమని గిరిజన బిడ్డల వెల్లివిరిసిన అభిమానం తెలంగాణ రాష్ట్ర సాధనలో కళాకారుడిగా తమ ఆటా పాటలతో తెలంగాణ రాష్ట్రానికి సేవలు అందించిన గొప్ప కళాకారుడు ప్రజా కవి గాయకుడు జాతీయ కోశాధికారి భట్టు వెంకన ఆల్ ఇండియా బంజారా సేవా సంఘంహైదరాబాద్ పబ్లిక్ స్కూల్లో చదువుతున్న గిరిజన బాలబాలికలకు గత కొన్ని ఏళ్లుగా హాస్టల్ వసతి లేక

చాలామంది విద్యార్థిని విద్యార్థులు వసతి గృహాలు సౌకర్యం లేక విద్యను కొనసాగించలేక మధ్యలోనే వెళ్ళిపోయినారని కొంతమంది విద్యార్థుల తల్లిదండ్రులు వ్యవసాయమును వదిలిపెట్టి హైదరాబాద్ మహానగరంలో అద్దె కట్ట లేక తీవ్ర ఆవేదన పడుతున్నారని మరి కొంతమంది అక్కడక్కడ ప్రైవేట్ హాస్టల్లో ఒకటవ తరగతి పిల్లలనుండి 12వ తరగతి పిల్లల వరకు రక్షణ లేని వాతావరణంలో విడిచిపెట్టి వెళుతున్నారని పిల్లలు మూత బరువు పుస్తకాలతో దట్టమైన ట్రాఫిక్ రోడ్లను దాటుతూ అనేకమార్లు ప్రమాదాల నుండి బయటపడుతున్నారని హైదరాబాద్ పోలీస్ స్కూల్లో శాశ్వత హాస్టల్ భవనం నిర్మించాలని హాస్టల్ నిర్మాణం పూర్తయ్యేంతవరకు మంచి అద్దె భవనమును తీసుకొని పిల్లలను సంరక్షణ చేయాలని తెలంగాణ రాష్ట్ర హైకోర్టు వారికి అపిల్ చేయగా గౌరవ హైకోర్టు వారు శ్రీ భట్టు వెంకన్న వేసిన అపిల్ను స్వీకరించి శాశ్వత హాస్టల్ భవనం నిర్మించాలని నిర్మాణాలు పూర్తి అయ్యే లోపు మంచి అద్దే భవనం తీసుకొని పిల్లలను రక్షించాలన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది ఈ సందర్భంగా ప్రశ్నించే గొంతుకైనా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి గారు హైకోర్టు వారి ఆదేశాలను వెంటనే అమలుపరిచి పిల్లల జీవితాలలో వెలుగు నింపాలని ప్రజా కవి గాయకుడు తెలంగాణ ఉద్యమకారుడు భట్టు వెంకన్న

# ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్న కాంగ్రెస్.

## జనగామ జిల్లా కాంగ్రెస్ నాయకులు ఇజ్జగిరి రాములు.



మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం.

జనగామ జిల్లా బచ్చన్నపేట మండల కేంద్రంలో జనగామ జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఇజ్జగిరి రాములు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ఎలక్షన్ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను బాగంగా, తెలంగాణ విద్యార్థులకు జాబ్ కాలండర్ రిలీజ్ చేస్తామని ఆనాడు చెప్పినట్టుగానే, అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో,జాబ్ క్యాలెండర్ రిలీజ్ చేయడం ఎంతో గొప్ప విషయమని, రాష్ట్ర విద్యార్థుల కల నెరవేరిందని అన్నారు, గత బిఆర్ఎస్ ప్రభుత్వం విద్యార్థులకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తుందని త్వరలోనే ఇందిరమ్మ ఇండ్లు చేపట్టబోతున్నామని, రైతులకు ఇచ్చిన హామీ మెరకే 2 లక్షల రుణమాఫీ ఏకకాలంలో చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని అన్నారు.

# రంగా రెడ్డి జిల్లాలో షాద్నగర్లో హ్యూమన్ రైట్స్ మహిళలకు నియామకం పత్రాలు అందజేసిన అడ్వకేట్ వంశీకృష్ణ



మహిళలకు రాజ్యాంగం కల్పించిన హక్కులను కాపాడి పరిరక్షిస్తాము అధ్యక్షులు మంగళ పెల్లి హుస్సేన్

మన సాక్షి గొంతుక/ షాద్ నగర్ ప్రతినిధి:-

రంగా రెడ్డి జిల్లా షాద్ నగర్ లోని నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ సోషల్ సర్వీస్ ఫర్ చేంజ్ అఫ్ ఇండియా నియోజకవర్గ ప్రెసిడెంట్ సి ఎచ్ గోపాల్ అధ్యక్షతన సమావేశనికి ముఖ్య అతిగా వచ్చిన నేషనల్ హ్యూమన్ రైట్స్ అధ్యక్షులు మంగళ పెల్లి హుస్సేన్ హై కోర్ట్ అడ్వకేట్ వేల్పురి వంశీకృష్ణ చేతుల మీదుగా నూతన కమిటీ సభ్యులకు నియామక పత్రాలు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా జాతీయ అధ్యక్షులు మంగళపల్లి హుస్సేన్ మాట్లాడుతూ... సమాజంలో సమస్యల గురించి స్పందించి అధికారుల దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేయాలని అన్నారు, ప్రతి ఒక్కరు సామాజిక సేవా దృక్పథంతో పనిచేయాలని సభ్యులకు పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో జాయింట్ సెక్రెటరీ పాతపల్లి సాయిరాం, గైడెన్స్ అడ్వైజర్ బి కే వీరయ్య, రంగారెడ్డి జిల్లా జాయింట్ సెక్రెటరీ బాలయ్య,నందిగామ మండల ప్రెసిడెంట్ మహిళా విభాగం గడ్డం స్వరూప, వైస్ ప్రెసిడెంట్ మంజుల, షాద్నగర్ జనరల్ సెక్రెటరీ మాధవి లత, కొత్తూరు మండలం ప్రెసిడెంట్ పి శంకర్, బాబురావు,తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాల్లో ప్రీస్కూల్లు సద్వినియోగం చేసుకోవాలి



తల్లిపాలు పిల్లలకు అమృతంతో సమానం

అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు, అన్నప్రాసన, సీమంతాలు

మెదక్ జిల్లా మహిళా, శిశు సంక్షేమాధికారిణి బ్రహ్మాజీ

మన సాక్షి గొంతుక/న్యూస్ మెదక్ ప్రతినిధి

తల్లిపాలు బిడ్డకు అమృతంలాంటివని పుట్టినబిడ్డకు వెంటనే ముర్రుపాలు తాగించాలని... అంగన్వాడీ కేంద్రాల్లో ప్రస్తుతం ప్రీస్కూల్ విద్యాబోధన జరుగుతోందని దీనిని సద్వినియోగం చేసుకోవాలని మెదక్ జిల్లా మహిళా, శిశు సంక్షేమాధికారిణి (పీడీ) బ్రహ్మాజీ అన్నారు.

శనివారం జిల్లా కేంద్రమైన మెదక్ పట్టణంలోని పిట్లంబేస్లో తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పీడీ బ్రహ్మాజీ మాట్లాడుతూ... బిడ్డ పుట్టిన వెంటనే ముర్రుపాలు పట్టాలని పిల్లలకు రోగ నిరోధకశక్తినిస్తాయని తెలిపారు. అలాగే ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు ప్రీస్కూల్ బోధన చేయడం జరగుతుందన్నారు.జిల్లా వ్యాప్తంగా అంగన్వాడీ కేంద్రాల్లో గర్భిణీలు, బాలింతలు, కౌమారదశలోని బాలికలకు పౌష్టికాహారం అందించడంతో పాటు వారు తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేస్తున్నామని పీడీ బ్రహ్మాజీ వివరించారు. ఈ సందర్భంగా చిన్నారులకు అన్నప్రాసన, గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సీడీపీవో నీలిమ కిరణ్, సూపర్వైజర్ జయంతి, పోషణ అభియాన్ జిల్లా ప్రాజెక్ట్ అసిస్టెంట్ మహేష్ రామవత్,,కౌన్సిలర్ గాయత్రి, అంగన్వాడీ టీచర్లు రేణుక, స్మరణ, మహిళా శక్తి కేంద్రం బాధ్యులు సంతోషిణి, సఖి సెంటర్ బాధ్యులు రేణుక, ఆశా వర్కర్ మంజుల, బాలింతలు, గర్భవతులు, అంగన్వాడీ చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# గత ప్రభుత్వం లెక్కన ఈ ప్రభుత్వం కూడానా

-ప్రాణహిత ముంపు రైతులను ఆదుకునేది ఎవరు?
-పాలకుల తియ్యటి మాటలతోనే రైతులకు నష్టపరిహారం వచ్చినట్లేనా?
-సంకే రవి సిపిఎం మంచిర్యాల జిల్లా కార్యదర్శి



మన సాక్షి గొంతుక, ఆగస్టు 03. (చెన్నూర్)

ప్రాణహిత వరద ముంపు మూలంగా వేమన పల్లి, కోటపల్లి,చెన్నూర్ మండలాల్లోని రైతులు పంటలను కోల్పోయి తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురౌవుతున్నారు. గత పాలకుల నుంచి నేటి పాలకుల వరకు తీయటి మాటలతోటి రైతులను నమ్మించడం తప్ప నష్టపరిహారము ఇప్పించిన దాఖలాలు లేవు. ఓట్లేసి అధికారమిచ్చిన రైతులు వరదల మూలంగా తమ భూములు,పంటలు కోల్పోయి కోల్కోలేని నష్టానికి గురవుతున్న ఎవరు పట్టించుకుంటారో సమాధానం చెప్పాలని సిపిఎం ప్రశ్నిస్తుంది. ఆగస్టు 2 వరకు జరిగిన అసెంబ్లీ సమావేశాలు చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఒక్కరోజే ఏకధాటిగా 17 గంటలు సమావేశం జరిగిందాని చరిత్ర పుటల్లో ఎక్కిందని గొప్పలు చెప్పుకుంటున్న పాలకులకు రైతుల బాధలు అసెంబ్లీలో చర్చించి, పరిష్కారం మార్గాలు కనుక్కొని,నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని కనీస చర్చను కూడా చేయకపోవడం ఏమిటి?అని సిపిఎం ప్రశ్నిస్తుంది. నమ్మి ఓట్లేసి అధికారాన్ని కట్టబెడితే గత ప్రభుత్వం ఈ ప్రభుత్వం రైతులను నిండా ముచ్చడం జరుగుతుంది. తక్షణమే వరద ముంపు లో పంటలు కోల్పోయిన రైతులను ఆదుకోవాలి. నష్టపరిహారం ఇవ్వాలి. రైతులకు భరోసా కల్పించాలని మరోసారి వరద ముంపు సమస్య రాకుండా తగిన చర్యలు తీసుకోవాలని సిపిఎం ఈ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాది. ఈ సమావేశంలో సంకే రవి సిపిఎం జిల్లా కార్యదర్శి, చెన్నూర్ ఏరియా నాయకులు రాతిపల్లి నగేష్, సిడం.సమ్మక్క, సామల ఉమారాణి,కుందారపు చంద్రన్న,భోగే నాగజ్యోతి భోగే సత్యం గార్లు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలి



మనసాక్షి/గొంతుకలో/మేడ్చల్ ప్రతినిధి/విఠల్/ఆగస్టు2:

జగద్గిరిగుట్టలోనీ ఆర్యవైశ్య భవన్ లో సర్కిల్ ఇన్ స్పెక్టర్ %జ×%క్రాంతి కుమార్ గారి నేతృత్వంలో ఏర్పాటు చేసిన డ్రగ్ డిడక్షన్ ప్రోగ్రాం మత్తు పదార్థాల అవగాహన సదస్సు కు ముఖ్యఅతిథిగా విచ్చేసిన ను బాలనగర్ జోన్ డిసిపి సురేష్ కుమార్ %శూూ% గారు ఏసీపీ హనుమంతరావు గారు విచ్చేసి యువతను ఉద్దేశించి మాట్లాడుతూ మాదకద్రవ్యాలను వ్యసనంగా మార్చుకొని విద్యార్థులు యువత జీవితాలను నాశనం చేసుకోవద్దని పిలుపునిచ్చారు మత్తు పదార్థాల వినియోగం వల్ల యువత జీవితాలు అంధకారమవుతున్నాయి అన్నారు మదకద్రవ్యాల నిర్మూలనకు విద్యార్థులు తమ దృష్టికి వచ్చిన అంశాలను తమకు తెలియజేయాలని కోరారు దేశ ఆర్థిక వ్యవస్థకు డ్రగ్స్ మాఫియా ప్రమాదకరంగా మారిందని ప్రధానంగా దారులు కళాశాలలపై ఎక్కువగా దృష్టి పెట్టారని ఆందోళన వ్యక్తం చేశారు డ్రగ్స్ ను అరికట్టడానికిడ్రగ్ రహిత సమాజాన్ని నిర్మించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని అన్నారు. డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలను వివరించే పోస్టర్లు కరపత్రాలను పంపిణీ చేసి విద్యార్థులతో సంఘం నాయకులతో ప్రతిజ్ఞ చేయించారుఈ కార్యక్రమంలో యువజన సంఘం నాయకులు కుమార్ యాదవ్, పాఠశాల యజమాన్యాలు రవీందర్రావు, యాదగిరి,కాలనీ అసోసియేషన్ సభ్యులు ఎం. విఠల్ బి.విఠల్ నర్సింహులు వేరేష్ యువత మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# పెండింగ్ భూ సమస్యల పరిష్కారానికి పటిష్ట చర్యలు::సిసిఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్

మన సాక్షి గొంతుక/న్యూస్ మెదక్ ప్రతినిధి

జిల్లాలో పెండింగ్ భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకుంటుందని నవీన్ మిట్టల్ సి.సి.ఎల్.ఏ తెలిపారు. శనివారం హైదరాబాద్ సీసీఎల్ఏ కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్లతో పెండింగ్ భూ సమస్యల పరిష్కారం పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రివ్యూ నిర్వహించారు.జిల్లాలో ఇప్పటి వరకు పెండింగ్ ధరణి దరఖాస్తుల పరిష్కారానికి తీసుకున్న చర్యల పై జిల్లాల వారీగా అడిగి తెలుసుకున్నారు. రికార్డులు పరిశీలించి క్షేత్రస్థాయిలో విచారణ చేసిన తర్వాత సంబంధిత దరఖాస్తుల ఆన్ లైన్ లో అప్ డేట్ చేసి పరిష్కరించాలని అన్నారు. నవీన్ మిట్టల్ సి.సి.ఎల్.ఏ మాట్లాడుతూలి రాష్ట్రంలో ఉన్న పెండింగ్ భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, నూతన ఆర్వోఆర్ చట్టం ముసాయిదా బిల్లును రూపొందించి ప్రజలకు అందుబాటులో ఆన్లైన్ లో పెట్టిందని అన్నారు.నూతన చట్టం ముసాయిదా క్రింద సెక్షన్ 4 ప్రకారం కొత్త ఆర్వోర్ రికార్డ్ రూపకల్పన, అందుబాటులో ఉన్న రికార్డ్ సవరణకు అవకాశం ఉందని, గత చట్టం కింద నిలిచిపోయిన సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారానికి సెక్షన్ 6 వెసులుబాటు కల్పించిందని, సిసిఎల్ఏ వెబ్ సైట్ నందు ముసాయిదా బిల్లు అందుబాటులో ఉందని అన్నారు. ఆర్వోఆర్ ముసాయిదా బిల్లు పై ప్రజలు తమ సలహాలు సందేహాలు, అభిప్రాయాలను సిసిఎల్ఏ వెబ్ సైట్ %ఛ్ఛ్.ఎఎశ్రీఞ్.వశ్రీఖఅస్త్రుఖ్ఝ.స్త్రశీజ.ఱఅ% ద్వారా లేదా %తీశీతీ-తీవజవ్వశ్రీఖఅస్త్రుఖ్ఝ.స్త్రశీజ.ఱఅ% మెయిల్ ద్వారా ఆగస్టు 23 వరకు తెలియజేయాలని ఆయన తెలిపారు.రాష్ట్రంలోని అదనపు కలెక్టర్లు, రెవెన్యూ డివిజన్ అధికారులు నూతన ఆర్వోఆర్ చట్టం ముసాయిదా బిల్లును పరిశీలించి, క్షేత్రస్థాయిలో ఉన్న భూ సమస్యల పరిష్కారానికి అవసరమైన సలహాలు సూచనలు సకాలంలో అందజేయాలని సీ.సీ.ఎల్.ఏ కమిషనర్ సూచించారు. ప్రజల నుండి వచ్చిన సూచనలు సలహాలు మేరకు కొత్త చట్టాన్ని ప్రభుత్వం రూపొందిస్తుందని సీసీఎల్ఏ కమిషనర్ తెలిపారు. నూతన ఆర్వోఆర్ చట్టం అమలులోకి వచ్చే లోపు పెండింగ్ ధరణి దరఖాస్తులను పరిష్కరించాలని, మరో 3 వారాల వ్యవధిలో పూర్తి స్థాయిలో ధరణి దరఖాస్తులు పరిష్కారమయ్యే విధంగా అధికారులు క్షేత్రస్థాయిలో పనిచేయాలని ఆయన ఆదేశించారు. ధరణి ద్వారా వచ్చిన దరఖాస్తులను తిరస్కరించే పక్షంలో తప్పనిసరిగా కారణాలను తెలియజేయాలని అధికారులకు సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న లిజిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ, మెదక్ జిల్లాలో ధరణి ద్వారా మొత్తం74510 దరఖాస్తులు వచ్చాయని, వాటిలో ఇప్పటివరకు 45145 దరఖాస్తులను ఆమోదించామని-20179 దరఖాస్తులను తిరస్కరించడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం ధరణి దరఖాస్తుల పెండింగ్ లో , దరఖాస్తులు, అదనపు కలెక్టర్ స్థాయిలో1001, రెవెన్యూ డివిజన్ అధికారుల స్థాయిలో-,575 తహసిల్దార్ లు వద్ద 619 దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని , వీటిని సకాలంలో పరిష్కరిస్తామని, తిరస్కరించే దరఖాస్తుల పై తప్పనిసరిగా కారణం తెలియజేస్తామని కలెక్టర్ తెలిపారు.




ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ రెవిన్యూ వెంకటేశ్వర్లు, మెదక్ ఆర్డీవో రమాదేవి , మండలాల నుండి తహసిల్దార్ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.